- ముడా భూములు వెనక్కిచ్చిన సిద్ధూ భార్య
- వాణిజ్య సిలిండర్‌పై రూ.48.5 పెంపు
- బుల్డోజర్ కూల్చివేతలపై మార్గదర్శకాలు: సుప్రీం
- ఈ ఏడాది 1.4 లక్షల టెక్ ఉద్యోగాల కోత
- ఫేక్ సుప్రీం విచారణతో 7 కోట్లు టోకరా

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం WEDNESDAY 2.10.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 118 ‖ వెల (Price) రూ.6.50

గాంధీ జయంతి

బుధవారం, సూర్యోదయం: 6-06, సూర్యాస్తమయం: 6-04. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం తిథి: అమావాస్య రాత్రి 12-19 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి పగలు 12-19 వరకు, తదుపరి హస్త. వర్జ్యం: రాత్రి 9-54 నుంచి రాత్రి 11-42 వరకు. రాహుకాలం: పగలు 12-05 నుంచి పగలు 1-34 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-41 నుంచి పగలు 12-29 వరకు. అమృతకాలం: లేదు. మహాలయ (పెత్తర) అమావాస్య, ఎంగిలిపూల బతుకమ్మ.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

## • బతుకే కూలింది.. ఇక బతుకమ్మ ఎక్కడిది?



### కేసీఆర్ సారు చీరలిచ్చిండు.. రేవంత్ ఇల్లు కూలగొట్టిండు

మార్పు.. మార్పు.. అని చెప్తే నమ్మి ఓటేస్తే ఈ రేవంత్‌రెడ్డి మమ్మల్ని నడిమిట్ల బొందపెట్టిండు. రెక్కలు ముక్కలు జేసి కట్టుకున్న ఇంటిని కూలగొట్టేసిండు. మా బతుకే కూలిపాయె.. ఇగ బతుకమ్మ ఎట్లాడాలె? తెలంగాణ అచ్చినప్పటి సంది ఈ దినం అచ్చిదంటే అందరం ఈ చెరువుకాడనే బతుకమ్మ ఆడేది. కేసీఆర్ సారు చీరలు పంచేది. పది దినాలు సంబురాలు ఉంటుండె. రేవంత్‌రెడ్డి అచ్చినకాడినుంచి రాష్ట్రాన్ని సర్వనాశనం జేత్తున్నడు. కేసీఆర్ సారు లెక్క రైతుబంధు ఇయ్య చేతగాదు. రుణమాఫీ చెయ్య ముఖం లేదు. దరిద్రమైన పనులు జేయమంటే ఫస్ట్ ఉంటడు. ఇంతమంది పేదోళ్ల ఏడుపు మంచిది గాదు.. ఇంతకింత అనుభవిస్తడు.

- తార, సున్నం చెరువు హైడ్రా బాధితురాలు

## థేమ్స్ థీమ్స్

# ఒక్క ఇల్లూ కూల్చలేదు

- పకడ్బందీ ప్రణాళిక, సీవరేజ్ ట్రీట్మెంట్‌తో నదికి కొత్తరూపు › 2
- వరదల నియంత్రణకు పక్కా సిస్టం
- కూల్చివేతలే తప్ప మూసీపై ఎక్కడా కనిపించని 'థేమ్స్ యాక్షన్ ప్లాన్'



లండన్ నగరానికి మరింత వన్నెతెస్తూ థేమ్స్ నదికి ఇరువైపులా పరుచుకున్న భవనాలు, నిర్మాణ సముదాయాలు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీపై చెప్తున్నట్టు ఎఫ్‌టీఎల్, బఫర్ అంటూ పోతే లండన్ ఉనికే ప్రశ్నార్థకమయ్యేది!

## • కల రాలింది.. ఎన్ని రాళ్లు పేరిస్తే ఇల్లవుతుంది?



### మూసీలో కూల్చివేతలు.. 150 ఇండ్లు నేలమట్టం

- పేదల ఆక్రందనలు పట్టని రేవంత్ సర్కార్
- పోలీస్ బందోబస్తు మధ్య ఇండ్లు కూల్చివేత
- ఇరుకు గల్లీల్లోకి రాని బుల్డోజర్లు, జేసీబీలు
- 50 మంది కూలీలను తెచ్చి కూల్చివేతలు
- మా ఇండ్లను బలవంతంగా కూలుస్తున్నరు
- సామాన్లూ తీసుకోనియ్యలేదు: బాధితులు › 2

ఓటేస్తే మా జీవితాలను బర్బాద్ చేసిండు. ఐదు రోజుల నుంచి నీళ్లు లేవు, తిండిలేదు, ఇండ్లలో పాచిపనులు చేసి ఓ ఇల్లు కట్టుకున్నం. దానినీ కూల్చివేసిండు. ఇప్పుడు మమ్మల్ని రోడ్లమీద నిలబెట్టిండు. మా బతుకులను ఆగం జేసిండు. ఇప్పటికైనా మా ఇల్లు మాకు ఇస్తే, ఎంత కష్టమైనా మళ్లీ కట్టుకుంటం. ఇంకెక్కడికీ పోయేది లేదు.

– చాంద్‌బీ, శంకర్‌నగర్ బాధితురాలు



అంబర్‌పేటలోని న్యూ తులసీరాంనగర్‌లో మూసీ కూల్చివేతలపై ఆందోళనకు గురవుతున్న వృద్ధురాలికి భరోసా ఇస్తున్న కేటీఆర్

బస్తీలకు బీఆర్‌ఎస్ భరోసా

# ఇండ్లు కూల్చాలని ఇందిరమ్మ చెప్పిందా?

- సామాన్యులను బజారున పడేసి మూసీలో రిసార్టులు కడ్తరా?
- గరీబోళ్ల ఇండ్లు కూల్చుడు కాదు.. గ్యారెంటీలు అమలుచెయ్
- రేవంత్‌రెడ్డీ.. నీ తాటాకు చప్పుళ్లకు భయపడం.. తాట తీస్తం
- నియంత పాలనను సవాల్‌చేసే నా స్ఫూర్తిని గూండాలు ఆపలేరు
- కేటీఆర్ హెచ్చరిక.. అంబర్‌పేట్ న్యూ తులసీరాంనగర్‌లో పర్యటన
- కేసులకు భయపడొద్దని మూసీ కూల్చివేతల బాధితులకు భరోసా
- కేసులు పెడితే సుప్రీంకోర్టు దాకా వెళ్లి కొట్లాడుతామని స్పష్టీకరణ

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ) : 'ఇందిరమ్మ రాజ్యం పేరిట ఇండ్లు కూలగొట్టుమని ఇందిరమ్మ చెప్పిందా? సోనియమ్మ చెప్పిందా?' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. పేదల ఇండ్లు కూల్చి రిసార్టులు కడితే ఒరిగేదేమిటి రేవంత్? అంటూ నిలదీశారు. అంబర్‌పేట్ నియోజకవర్గంలోని మూసీ పరీవాహక ప్రాంతాలైన న్యూ అంబేద్కర్ నగర్, న్యూ తులసీరాంనగర్ ప్రాంతాల్లో కేటీఆర్ మంగళవారం పర్యటించి బాధితులకు భరోసా కల్పించారు. పేదల ఇండ్లను కూల్చాలనుకుంటున్న రేవంత్ ముందుగా ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 'ఇందిరమ్మ రాజ్యం పేరిట అందరికీ ఇండ్లు కట్టించాల్సింది పోయి.. పేదల ఇండ్లను బుల్డోజర్లతో కూల్చేందుకు వస్తున్నరు.. రాష్ట్ర బడ్జెట్‌లో సగం డబ్బును మూసీ పేరిట ఖర్చు చేసేలా రేవంత్ ప్లాన్ చేసిండు.. మల్లయ్య లాంటి పేదల ఇంటిని కూల్చి, రిసార్టులు, రిక్రియేషన్ జోన్లు నిర్మిస్తే ఒరిగేదేమిటి?' అని ప్రశ్నించారు. 'మీరు గెలిపించిన కిషన్‌రెడ్డి పదవులు పొంది.. మీ కష్టాల్లో తోడు లేకుండా పారిపోయారు.. తప్పించుకు తిరిగేటోడు నాయకుడెట్లయితడు?' అని కిషన్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. గరీబోళ్ల కోసం పనిచేస్తానని › 3వ పేజీలో

## కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ దాడి

- అంబర్‌పేట పర్యటనలో దారికాచి వీరంగం
- మూసీ బాధితులకు భరోసా ఇచ్చేందుకు వెళ్తుండగా అటకాయించిన కార్యకర్తలు
- కారుపైకి ఎక్కి అద్దాల ధ్వంసానికి యత్నం
- నిలువరించకుండా పోలీసుల ప్రేక్షకపాత్ర

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ) అంబర్‌పేట/చిక్కడపల్లి : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి తెగబడ్డారు. కాన్వాయ్‌ని వెంబడించి మరీ దారికాచి అటకాయించి వీరంగం సృష్టించారు. ఏకంగా కేటీఆర్ ఉన్న కారుపైకి ఎక్కి అద్దాలను వెంటతెచ్చుకున్న ఆయుధాలతో ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారు. వారిని అడ్డుకునేందుకు కేటీఆర్ భద్రతా సిబ్బంది.. బీఆర్‌ఎస్ నాయకులు ప్రయత్నించగా పలువురు › 3వ పేజీలో

# అన్నీ వాళ్లకు చెప్పి చేయాలా?

## హైకమాండ్‌పై ముఖ్యమంత్రి రుసరుస

- క్యాబినెట్ భేటీలో సహచరులపై చిటపట
- గత 20న హైడ్రాపై తీవ్ర వాదోపవాదాలు
- అభ్యంతరాలపై తనతో చెప్పకుండా ఢిల్లీకి తరచూ ఫిర్యాదులు ఏమిటని సీఎం ప్రశ్న
- గడియకోసారి ఢిల్లీకి పిలిపించి వివరణ అడుగుతున్నారని పార్టీ పెద్దలపై అసహనం
- అభ్యంతరాలపై చర్చించే అవకాశం తమకు ఎక్కడ ఇస్తున్నారని ప్రశ్నించిన మంత్రులు
- గ్రేటర్ ఎన్నికలకు ముందు కూల్చివేతలేంది?
- ఇట్లయితే పార్టీ, ప్రభుత్వం పరిస్థితి ఏం కావాలనుకుంటున్నారని మంత్రుల ఆగ్రహం
- ముఖ్యమంత్రి వ్యాఖ్యలు మళ్లీ ఢిల్లీకి చేరవేత
- మళ్లీ పిలిచి వివరణ అడిగిన అధిష్ఠానం
- ఖర్గేకు పరామర్శ నెపంతో ఢిల్లీకి రేవంత్ › 6
- హైడ్రాపై పార్టీ సీనియర్లను కలిసి వివరణ



హైడ్రా కూల్చివేతలు, మూసీ రెడ్‌మార్కింగ్.. కాంగ్రెస్‌లో చిచ్చు రేపుతున్నది. కాంగ్రెస్ అధిష్ఠానంపై సీఎం రేవంత్ రుసరుసలాడుతుంటే.. ముఖ్యమంత్రి ఏకపక్ష ధోరణిపై కొందరు మంత్రులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రేవంత్ వైఖరిపై అధిష్ఠానానికి ఫిర్యాదులు అందాయని, దానిమీదే సీఎంను పిలిచి వివరణ అడిగినట్టు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

## కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

'సూర్యలత' కార్మిక సంఘం ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కేవీ గెలుపు

సీఎం ఇలాకాలో విజయంపై బీఆర్‌ఎస్ సంబురాలు › 7

## నేటినుంచి స్కూళ్లకు దసరా సెలవులు

› 7

# కాంగ్రెస్ హామీలకు 300 రోజులు



- సీజన్ ముగిసినా 'రైతు భరోసా' ఇయ్యలే
- 2 లక్షల రుణమాఫీ రైతులందరికీ దక్కలే
- ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాల భర్తీ తూచ్
- రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు ఏమాయె?
- వృద్ధాప్య, దివ్యాంగ పింఛన్లనూ పెంచలే
- మహిళలకు ఇస్తామన్న 2,500 హుళక్కే
- కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని 6 గ్యారెంటీల్లోని 13 హామీలు అసంపూర్తిగా అమలు

హైదరాబాద్, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): తియ్యటి మాటలు చెప్పారు.. 420 హామీలు ఇచ్చారు.. అధికారం చేపట్టిన 100 రోజుల్లో హామీలు అమలుచేస్తామన్నారు.. దేవుళ్లపై ఒట్లు వేశారు.. కానీ, పాలనాపగ్గాలు చేపట్టి 300 రోజులైనా హామీల అమలును పట్టించుకోవడం లేదు. ఇదీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరు. మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, ఉద్యమకారులు, ఆటోడ్రైవర్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, కులవృత్తులు.. ఇలా సబ్బండవర్ణాల ప్రజల ఓట్లను దృష్టిలో పెట్టుకొని 420 హామీలతో మ్యానిఫెస్టోను విడుదల చేసింది కాంగ్రెస్ పార్టీ. వాటిని › 6వ పేజీలో



రైతులందరికీ రుణమాఫీ చేయకపోవడాన్ని నిరసిస్తూ పెద్దపల్లిలో మంగళవారం కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకంటి చందర్, రైతుల సంఘాల నేతలు › 7

## రుణమాఫీ ఇంకా పూర్తికాలె



- భూమి ఉన్న ప్రతి రైతుకూ మాఫీ.. కొనసాగుతున్న ప్రక్రియ
- కుటుంబ నిర్ధారణ పూర్తయ్యాకే రైతుల ఖాతాల్లో డబ్బులు
- మా ప్రభుత్వానికిది తొలి ఏడాదే.. దానికీ 2 నెలలున్నయ్
- 2 లక్షల పైన రుణం ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటిస్తాం
- మంత్రి తుమ్మల ప్రకటన.. డెడ్‌లైన్‌పై స్పష్టత కరువు › 7

## రజాకార్లతో పోరాడినట్టే.. మూసీ వ్యతిరేకులతో పోరాటం



కూల్చివేతల ఆందోళనలపై మంత్రి కోమటిరెడ్డి మండిపాటు › 3

## మూసీ కూల్చివేతలపై కోర్టుకెళ్తా



పైసా తీసుకోకుండా కేసు నడిపిస్తా

అధిష్ఠానం దృష్టికి ఈ అన్యాయాన్ని తీసుకెళ్తా: మధుయాష్కీ › 6

# కడుపుకాలి తిడితే.. 70 ఏండ్ల వృద్ధుడిపై కేసు




- ఇండ్ల కూల్చివేతలకు అధికారుల సర్వే › 2
- బాధితుల ఆవేదనపై పోలీసుల ఉక్కుపాదం
- సీఎంను దుర్భాషలాడాడని 3 సెక్షన్లు నమోదు

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 72 | 110 | 191 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 132 | 218 |

Conditions Apply. Issued in the interest of consumers



## ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం

- సుమారు 500 మిస్సైల్స్, రాకెట్ల ప్రయోగం
- అమెరికా హెచ్చరించిన కొద్ది గంటల్లోనే దాడి
- బాంబుల మోతతో దద్దరిల్లిన టెల్ అవీవ్ › 10
- ఇజ్రాయెల్‌కు మద్దతుగా రంగంలోకి అమెరికా
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రం
- లెబనాన్‌లో ఇజ్రాయెల్ భూతల దాడులు




## హైదరాబాద్‌లో డీజేలపై నిషేధం

- ర్యాలీల్లో ఫైర్ క్రాకర్స్‌పైనా బ్యాన్ › 7
- పోలీస్ కమిషనర్ ఆనంద్ ఉత్తర్వులు
- ఉల్లంఘిస్తే ఐదేండ్ల జైలు, లక్ష ఫైన్

## రాష్ట్రానికి వరదసాయం 416 కోట్లు

- నిధులు విడుదల చేసిన కేంద్ర హోంశాఖ
- ఎన్డీఆర్‌ఎఫ్ నిధుల్లో మళ్లీ మొండిచేయి
- ఏపీ కేటాయింపుల్లో సగం కూడా ఇవ్వలె
- 8మంది ఎంపీలను ఇస్తే.. ఇదేం అన్యాయం?
- బీజేపీపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్

› 8